

# నీటి బుడగలు

మంగిని చూడకుండా, మంగితో మాటాడకుండా ఎలాగుండడం? మంగిని చూడకుండా రెండు రోజులు వరసగ్గా గడవ్వు. చూసినాక ఇంకే ప్రపంచమే లేనట్టుంటుంది.

"ఒరేయ్, సిన్నుడ్రులా చెప్పేసి, యెదవా! ఆ మంగితో కలిసి యింకోసారి చూశావంటే మక్కె లిరగదంతాను!" అయ్య రెండోసారి చాలా కోపంగా ఉన్నాడు. తనకీ తేల్చెయ్యాలనిపించింది.

"మంగి లేకుండా నే బతకలేను!" అదేదో 'హామ్లెట్' లాగ, గబుక్కున అనేశాడు.


"యెదవ సచ్చినోడా, యేంమాటంట్రా అది!" అమ్మ అందుకుంది.

అయ్య యేం అనకుండానే, ఉరుము మున్నట్టు చూసి వెళ్ళిపోయాడు. ఆ రేత్రే వలంగే పట్టుకుని, "మన్నేమన్నా సరే. నేనుమాత్రం మంగి నొదిలేది లేదు" అని స్పష్టంగా చెప్పేసి వెంటనే బయటికి వచ్చేశాడు.

ఆ రంగ నాయం ... జాలైంది. ఈ ...

కంటి రక్షణకు, సౌందర్యానికి
దర్బార్ కాటుక (రిజిస్టర్డు)



రాంబీర్ కంపెనీ, బొంబాయి-4.

## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు **12** మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. **1-25** న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P.)**
**P.B. 86, JULLUNDUR CITY.**

# నీటి బుడగలు

రోజులూ మంగీ, తనూ మామూలుగానే ఉంటున్నారు.

ఇవాళ సాయంత్రం మళ్లా ఆ గొడవ వచ్చింది.

"యెదవా, బుద్ధిలేదురా! కడుపున చెడబుట్టావు! మరీ ఎంతమాత్రం గేవం, యియేకం లేకుండాపోయినైయేంరా గాడిదా! నీ కదొక్కతే నత్తెం, మేమంతా అనత్తెంట్రా!" ఏమేమిటో అరవసాగాడు అయ్య.

"రంగన్నా! మొకం నూసి మోనపోకురా యెర్రోడా! ఒక్కగా నొక్కడివి; కని పెంచి వోళ్లం, మా మాటినరా. కులం చెడిపేదేగాని కూడెట్టదురా మంగి. పైగా నువ్వు దాన్ని మనువాడితే, ఆ గంగులుగాడు బతకనిస్తాడ్రా మన్ని? ఎందుకొచ్చిన తంపి? లచ్చనంగా అయినింటి పిల్లని మనువాడి, కడుపులో సల్ల కదలకండా పల్లకుంటే ఎంత సుకంరా వాయనా!..." అమ్మ సగం ఏడుపులో మొదలెట్టింది.

ససేమిరా అన్నాడు రంగడు. ఎంతాలోచించినా మనసు మంగిమీదకే పోతున్నది.

"దిక్కుమాలినోడా! ఎందుకు పుట్టావురా నా కడుపున! అసలు నువ్వు నాకు పుట్టలేదనుకుంటాను. పోరా! ఆ మంగిముండతో కలిసి నాశమైపో! చావు. ఇక్కడుండక. ఇంక నీ మొకం నూడను, పో!" అయ్య బలంగా మెడమీద చెయ్యేసి గుమ్మంబయట పడేలా తోశాడు. అమ్మ తలుపు దగ్గిర కూలబడి ఏడుస్తూ ఏమిటో అరుస్తున్నది. తను వచ్చేశాడు.

రంగడి గుండె ఝల్లుమంది. తెల్లారాక ఇన్నాళ్లలాగా ఇంటికి వెళ్లలేడు! వెళ్లితే అయ్య రానిస్తాడా? ఇంకెక్కడికి పోవాలి?

*స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినది, మీ సర్వశక్తులా దానిని కాపాడండి*
—జవహర్‌లాల్ నెహ్రూ

## దేశరక్షణ బాధ్యత మీకు కూడా వుంది

అగ్రశ్రేణిలోని ఒక్క జవానుకు కావలసిన సామగ్రిని సమకూర్చడానికి గృహరంగములో ఏడ్రైమండి వందమంది వరకూ పనిచేయాలి. నానాటికీ పెరుగుతూన్న రక్షణావసరాలకు తగినట్లు ఆయుధములు, ఇతర సామగ్రి నిరంతరాయముగా సతతులా కావాలి.

మీరు చేసేపని అతి ముఖ్యమైనది. దుబారాను, మందకొడితనాన్ని రూపుమాపి, జాతి సామర్థ్యాన్ని పెంపొందించడానికి స్థిరనిశ్చయముతో కృషిచేయండి.

## మీ క్రమశిక్షణయే భారతదేశానికి రక్షణ





DA 63/510

వెనకేదో పర్వతాలు పేలినట్టు ఫెడీల్మంది. రంగడు ఉలిక్కిపడి లేచి కూర్చొని చుట్టూ చూశాడు.

అంతా నీటిమయమైపోయింది. డాము కడ్డంగా వేసిన గట్టు అటూ యిటూ అండలు అండలుగా పడి కొట్టుకుపోతున్నది. ఎదురుగ్గా ఉన్న చిన్న వంతెనలు రెండూ పెద్ద చప్పుడు చేస్తూ కూలిపోయాయి.

ఏరు, డాము కెగువన లోయంతా విస్తరించి, కొన్ని ఫర్లాంగు లటూ యిటూ నున్నటి మైదానంలా చదునుగా ఉంది. ఎక్కడా వడి, శబ్దం లేకుండా ప్రశాంతంగా పారే నీళ్ళు ఈ వన్ననిదార్లో పోతూంటే అమితమైన వేగం పుంజుకొని విపరీతంగా హోరు పెడుతున్నాయి. ఎగువకూ, దిగువకూ మధ్య యిరవై ముప్పై అడుగులు తేడా. దిగువన అన్నీ రాళ్ళు. ఆ రాళ్ళలోపడి విషం కక్కే తాచులాగ ఉవ్వెత్తున నురుగులతో పైకి లేస్తున్నది. సముద్రంలోలా కెరటాలు పెద్ద హోరుతో పడి లేస్తున్నాయి. ఒక్కొక్కటే చిన్న చిన్న వంతెనల్లాంటివి, మట్టి గట్లు అన్నీ కూలి కొట్టుకుపోతున్న చప్పుడు.

రంగడి కదే ప్రళయంలాగుంది. అతను పుట్టి పెరిగిన ఊర్లో యింత ఉద్రిక్తంగా పొంగే ఏర్లు లేవు. ఇక్కడికి వచ్చాక ఇదే మొదటి వరద. ఎలా దిగడం? అటూ యిటూ ముప్పై నలభై అడుగులు అంతా నీరే. బయటపడ్డ మెలాగ? దారి, తెన్నూ తెలియదు. రంగడి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. కేకలు పెట్టాడు, గట్టిగా అరిచాడు. కాని ఎవరికి వినబడతాయి! పరుగెత్తే ఏరు, కూలే గుట్టలు చేసే హోరుని చీల్చి తన గొంతు వంగ్గలదా! రంగడు చతికిలబడ్డాడు.

ఇంక ఇదే అంతం. అయ్య యింటికి రావద్ద న్నాడు. దేవుడు ఇంకే ప్రపంచంలోకే రావద్దన్నా డేమో! రంగడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఆ స్తంభంమీద అటూ ఇటూ తిరగడానికన్నా వీల్లేదు! ఏం దారి? రంగడి మనసు అదే ప్రశ్నతో మగ్గింది.

గంట, రెండు గంటలు, మూడు గంటలు.

వరద తగ్గుతుందనే ఆశ క్రమేపీ క్షీణిస్తున్నది. నీళ్లింకా ఇంకా ఎక్కువ కావడమేగాని తగ్గుముఖం పట్టలేదు. కాసేపు పంచన నిలబడి, బెంగటిల్లి చేసేదిలేక కళ్ళు మూసుకున్నాడు రంగడు, ఎప్పటికి తెల్లారుతుందా అని యెదురు చూస్తూ.

• • •

తెల్లారింది. కళ్ళు తెరిచేసరికి అటూ ఇటూ బ్లాకులమీద కూలీలంతా తనవంకే చూస్తున్నారు. ఎక్కడా వనున్నట్టు లేదు. వాళ్లందర్లో ముందరగా ఏడుస్తూ కూలబడి అమ్మ; ఆ పక్కనే నిలబడి అయ్య. అయ్యని అమ్మని చూడగానే రంగడొక్కసారి బావురుమన్నాడు. గుండెల్లో బరువుగా తిష్ఠవేసిన రాయేదో దించి

# శుద్ధమధ్యాక్కరాలు

## ఆరుద్ర

ఏమిటో ఎవ్వడో అంటే
ఎక్కడో ఎందుకో వింటే
ఆముకొని సీతమ్మతల్లి
అగ్నిలో దూకదా మళ్లీ,
సీమాన సీతిగా నడిచె
నిందు చూలాలినే విడిచె
రామరాజ్యానిదా పరువు
రమణులకు న్యాయమే కరువు

* * *

ఆంధ్రలో రోడ్లన్న భయము
ఆఫ్రికా అడవులే నయము
చాంద్రాయణము చేయు జనులు
జపము విడిచిన మేటిమునులు
గంద్రగోళపు ఆటవిడుపు
సంద్రంపుఘోష దగదుడుపు
ఇంద్రుడైనా గుడ్డివాడు
ఇచట గండము దాటలేదు.

* * *

చైనాను అరికట్టదలచి
సన్నిహితులను చేరబిలచి
సేనాసమేతమా కూటో
చేర్చింది అమెరికా రైటో
దానిపేరేమిటి? సీటో!
దానిలో ఉన్నాడు ఘూటో
ఖాను పాకిస్తాను బ్రూటో
కడకు చైనావెళ్ళి బైలో.

* * *

వనిత తానే వలచెనేని
వల్లకాదన్నచో హాని
వెనుకాడినంతనే నుయ్యి
మునుముందుకేగితే గొయ్యి
వనిత మోమే ముడిచెనేని
అనుసరిస్తే పెద్దగ్గాని
మనసుపడితే గాలిపడగ
మనసు విరిగిన సీటిబుడగ.

* * *

పాటుపడ స్వాతంత్ర్యమొచ్చె
ప్రభుత నాణ్యపు విరులువిచ్చె
ఛోటా నయాపైసలొచ్చె
చోద్యమ్ముగా మార్పుతెచ్చె
మీటర్లు లీటర్లు వచ్చె
మిల్లీ కిలోగ్రాములొచ్చె
నోటిలెక్కల బెడదహెచ్చె
పాటుపడడం పాతమచ్చె.

* * *

అక్షరజ్ఞానమ్ములేని
అధికారమెంతయో హాని
పక్షపాతమ్ములేని నేత
మక్షికమ్ముల తినని లూత
కుక్షింభరులు స్వార్థపరులు
కోరలున్నా నేడు సురలు
కక్ష కార్పణ్యాలతోను
కంచెయే మేస్తుంది చేను.

* * *

కసరికొట్టే మొరటుభర్త
కాపురంలో కలతకర్త
విసిగించు కసరైన భార్య
విధివిధించిన కఠినచర్య
కొసరి కొంపలుపీకు కొడుకు
గుండెశూలముకన్న దుడుకు
ఎసరుపెట్టే బంధుజనులు
ఎప్పుడూ కష్టాలగనులు. *

నట్టయింది.

రాత్రికన్నా భీకరంగా గోలచేస్తూ సాగిపో తున్నది ఏరు. మట్టిదిబ్బ చాలా మేర కొట్టుకు పోయింది. ఎత్తు బ్లాకులను తాసుకొని ఒక్కొక్క రాయివరసే ఎక్కుతున్నట్టుంది. కొండలదగ్గిర అటుపక్క, ఇటుపక్క వేసిన రోడ్లన్నీ సగం ఏరు మింగేసింది. దూరంగా జనం తన్నుద్దేశించి పలికే మాటలు, కేకలు ఇంకో ప్రపంచంలోంచిలాగా వినబడుతున్నాయి. అయ్యా, అమ్మా అంతా కొత్తగా కనబడు తున్నారు.

నిన్నటిదాకా తమా, వాళ్ళా ఒకటి. ఈ రోజు తముండేది మరో ప్రపంచంలో. ఈ మనుష్యుల్తో, మాటల్తో ఇంక సంబంధం లేదు. వాళ్లంతా తన కెదురుగ్గా దగ్గిరలోనే ఉన్నా, వాళ్లనూ, తననూ వేరుచేస్తూ ఎన్నో యోజనాల అఖాతాలు! వాటిని దాటడానికి వంతెనలు లేవు. తముండేది చావుకూ, బతుక్కూ మధ్య; స్వర్గానికి భూమికి మధ్య ఎక్కడో!

దూరాన్నుంచి తాళ్ళు విసురుతున్నారు; చేతులూగించుకుంటూ సలహాలిచ్చేవాళ్ళు, అటూ ఇటూ హడావిడిగా పరుగెత్తేవాళ్ళు, ఆడవాళ్ల ఏడుపులు — అంతా కోలాహలంగా ఉంది. పొద్దెక్కినకొద్దీ జనం ఎక్కువయ్యారు.

మధ్యాహ్నం. ఎండ కాలుస్తున్నది. కింద రాళ్లన్నీ కాలి, మండుతున్నాయి. పొద్దున్నే చద్దికూడు లేదు, కాఫీ లేదు. ఒళ్లంతా బద్ధకంగా, మత్తుగా అదోలా అయిపోయింది. తనే పాపం చేసుకున్నాడో! ఈనాడింత శిక్ష! నిన్న సాయంత్రం అయ్య విసురులో శపిస్తున్నట్టన్నాడు, "నా ఉసురోసుకుంటా" వని!

నిజంగానే అయ్య, అమ్మ ఉసురు తగిలిందేమో! వాళ్ల గుండెల్లో ఎంత చిచ్చుపెట్టాడో! మర్చిపోకుండా ఉండేందుకు దేవుడు తన కివాళే రుచి చూపిస్తున్నాడు!

కాదు, అబద్ధం! అలా నీరు కారిపోగూడదు! మంగికోసం ఇంతేకాదు, ఇంకెంత పరీక్ష పెట్టినా నెగ్గితీరాలి తను! ఇంకో గంటకల్లా ఈ వరదంతా తగ్గిపోతుంది. కింది కెళ్లిపోతాడు. మళ్లీ మంగిని కలుసుకుంటాడు. మంగి తనూ పెళ్లాడేసి, ఏ చెట్టుకిందో, ఎక్కడో హాయిగా ఇద్దరూ సంసారంచేస్తే గడవకపోతుందా! ఆశ కల్పించుకుని కళ్ళు తుడుచుకున్నాడు రంగడు.

సాయంకాలమయింది. వరద చూడడానికి చుట్టూ కొండలమీద, బ్లాకులమీద, వంతెన మీద లెక్కలేనంతమంది జనం. అటూ ఇటూ అన్నిచోట్లా ఆడా మగా తీర్థంలా జేరారు. రంగు రంగుల చీరలు, నగలు సింగారించిన సీతాకోక చిలకల్లాంటి అమ్మాయిలు, ముసలాళ్ళు, పిల్లలు, నూటుబూటు దొరలు, గోచీపాత నిరుపేదలు, కార్లలో విలాసంగా కదిలిపోయేవాళ్ళు, కాలినడకన సోద్దెం చూడ్డానికి వచ్చినవాళ్ళు— అంతా ఏటి తామసాన్ని చూసి ఆనందిస్తున్నారు.

# నీటిబుడగలు

అతని చుట్టూ మూగి, అక్కడి కెలా వెళ్లిందీ ఎప్పుడు వెళ్లిందీ, అసలు డాముకు ఎన్నాళ్ల క్రితం వచ్చిందీ, ఎక్కడ ఎవరిదగ్గిర పనిచేసేదీ అంతా కథలాగా చాటుకుంటున్నారు.

నీళ్లంతా తనవంకే గుచ్చి గుచ్చి చూస్తూంటే ఎటూ చూడలేకపోతున్నాడు రంగడు. ఒంట్లో ఏంపడక, నీరసం ఎక్కువైంది. చేతులూ, కాళ్ళూ వణుకుతున్నాయి. కిందికి చూడ్డానికి భయం. పక్కన దూరంగా బ్లాకులమీద మంగి, వాళ్ల నాన్న, అయ్యా, అమ్మా, ఇంకా చుట్టుపక్కలవాళ్ళు, ఎవరో పెద్దమనుష్యులు ఎన్ని గంటలు గడిచినా కదలకుండా అలాగే ఉన్నారు.

అమ్మ రాళ్లమీద కూలబడి చేతులు రెండూ తలకానించి ఏడుస్తున్నది. నాన్న కళ్లంట నీళ్ళు కారుతున్నా, అటూ యిటూ హడావిడి చేస్తూ తిరుగుతున్నాడు. తనతో బాటు వాళ్లకూ తిండితిప్పలు లేవు. మధ్యాహ్నం అంతా ఇళ్లకు పోయినప్పుడు వాళ్లిద్దరూ అలాగే కూలబడిపోయారు. మంగి కాసేపు తచ్చాడింది గాని వాళ్ల నాన్న లాక్కువెళ్లాడు.


నీళ్ళు స్తంభాన్ని మింగాలన్నట్టు అంత కంతకీ పైకి లేస్తున్నాయి. ఇంకో పదడుగులుంటుందేమో! అంతే... అది కాస్తా నిండితే తను!

చీకటి పడింది. మళ్లీ లైట్లు వెలిగాయి. చూడ్డానికి వచ్చిన జనమంతా ఇళ్లకు వెళ్లారు. అయ్యా, అమ్మా ఇంకొకళ్లిద్దరెవరో ఉన్నారంతే. తను కనబడేలాగ అటువైపు ఒక పెద్ద దీపం పెట్టారు.

వెల్లకిలా పడుకుని ఆకాశంలో చుక్కలను లెక్కబెడుతున్నాడు రంగడు.

ఉన్నట్టుండి అటుపక్క స్తంభమొకటి దభాల్న కూలి, పెద్ద చప్పుడు చేస్తూ నీళ్లలో కలిసిపోయింది. నీటితుంపర్లు ఎగిరి మీద పడ్డాయి.

ఎప్పుడో తెలియకుండా ఈ స్తంభమూ కూలుతుంది. ఇంకప్పుడు... రంగడనే స్వరూపం ఎలా మారుతుందో! ఈ నీళ్లనడిలో, ఇంతెత్తు



ఆవలిగట్టుకు

చిత్రం—టి. జానకీదేవి (అనపర్తి)

మీదినుంచి పడి, ఈ రాళ్లకేసి కొట్టుకుని ఎన్ని ముక్కలై ఎక్కడ తేల్తాడో? రంగడి ఒళ్ళు గుగుర్పొడిచింది.

కంబళ్లో అన్నం తింటూ వెంట్రుకలు లెక్కపెట్టాటడ, తనలాంటివాడే! చావు వాకిట నిలబడి చచ్చిపోతున్నానని భయపడ్డం వెర్రి కాకపోతే ఇంకేమిటి? — రంగడికి వేదాంతం తలకెక్కుతున్నది.

ఇరవైయేళ్ళు నిండని బ్రతుక్కి అప్పుడే ముగింపు పలికేస్తున్నాడు! అసలు ఇరవైయేళ్లలా అనిపించిందా! నిన్నగాక మొన్న గోచిపెట్టుకొని గోళీలు ఆడుతున్నట్టే ఉందింకా. ఇక్కడికి వచ్చినాక, మంగి తనని చూసి సిగ్గుపడి తొలగినప్పుడు, మంగి కొప్పులో మందార గుచ్చినపుడు— అప్పుడే తను పెద్దవాడినయానని కచ్చితంగా అనుకున్నాడు. రోజులు ఎవరో తరుముకు వస్తున్నట్టు పరుగెత్తుతున్నాయి. అప్పుడే చివరికి వచ్చేశాడు. అనలేమాత్రం వెలగకుండా ఆరిపోయిన దీపాలెన్నో!

ఏటనీరు బ్లాకులమించి కిందపడినప్పుడు కోటానుకోట్లు నీటిబుడగలు లేస్తాయి. ఆ బుడగలన్నీ కొన్నిఎక్కువ దూరంలో, కొన్నితక్కువ దూరంలో, కొన్ని వెంటనే మాయమౌతాయి. అంతా అంతే. ఒకరు ముందు, ఒకరు వెనక. అంతే తేడా.

అలా వెల్లకిలా పడుకుని పైకి చూస్తుంటే, ఈ భూమిమీద ఏదో చిల్లుల మూకుడులాంటిది బోర్లించినట్టు, దానికి బయట ఉజ్జ్వలంగా వెలిగే కాంతేదో నిండినట్టు అనిపిస్తుంది. ఈ నక్షత్రాలు, చంద్రుడు, సూర్యుడు అన్నీ ఆ చిల్లుల్లోంచి కనబడే కాంతి భాగాలు. ఈ మూకుడు కింద లేచిపడే నీటిబుడగన్నీ ఎంతసేపూ ఈ సంకుచిత పరిధిలోనే, ఇదే పరమ సత్యమన్నట్టు తిరిగి అరక్షణంలో అణిగిపోతాయి! ఇందుకోసం, బయట నిండిన అసలు నిజాన్ని మర్చిపోయి దాన్నెలా చేరుకోవాలన్న ఆత్రం, ధ్యాసే లేకుండా, అల్పమైనవాటికోసం ఉద్రేకాలతో ఆవేశాలతో కొట్టుకోడం! అయ్య, అమ్మ, పెళ్లాం, బిడ్డలు ఎవరు వీళ్లంతా? ఎక్కడో, ఎప్పుడో, లేచి కాసేపు తిరిగినట్టే తిరిగి, ఎక్కడో తెలియని, ఏ క్షణంలోనో కూలిపోయే నీటిబుడగలు! రంగడి ఆలోచనలు ఈ మాటల్లో కాకపోయినా, ఇదే బాటలో పోతున్నాయి.

మంగి యెవతె? రంగ డెవడు? అసలు వీళ్లిద్దరిమధ్యా భావాలు, బంధాలు కూడా నీటి బుడగల్లాంటివేనేమో!

రంగడికి దేవుడి బడిలో పాఠాలు నేర్చుకుంటున్నట్టుంది. ఇదివరకటి ఆదుర్దా, ఆవేదన లేవు. అంతా ప్రశాంతంగా ఉంది. తన చావెలాగూ ఖాయమన్న నమ్మకం కుదిరాక, రంగడికింక, మంగి, అయ్య, అమ్మ వీళ్లంతా

(తరువాయి 60 వ పేజీలో)